
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం 1-1-2024 పేజీలు9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


# రాష్ట్ర సంక్షేమంపై ప్రభుత్వ దృష్టి

### మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్



పోలాకి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజా సంక్షేమపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు మాజీ ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ఆదివారం పోలాకిలో 40. లక్షల రూపాయలతో నూతన సచివాలయం భవనాన్ని ఎం ఎల్ ఎ ధర్మాన కృష్ణ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగున్నర సంవత్సరాలులో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం ఎంతో అదృష్టంగా భావించాలని అన్నారు. నాణ్యమైన పక్కా భవనాలు నిర్మించి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వివరించారు. ప్రభుత్వం లబ్ధిదారులు ఎకౌంట్లో నేరుగా సీఎం బటన్ నొక్కి డబ్బులు వేస్తున్నారని ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 14 ఏళ్లు పరిపాలన లో ఏం చేశారని ప్రతి ఒక్కరు ఆలోచన చేసుకోవాలన్నారు . చంద్రబాబు నాయుడు నోరు విప్పితే సి ఎం సైకో అంటూ నోరు పారేసుకుంటున్నారని ప్రజలు తెలివి తక్కువ వాళ్ళు కాదని గ్రహిసున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. సి ఎం జగన్మోహన్ రెడ్డిని ఓడించేందుకు ఎన్నో కూటమిలు కుతంత్రాలతో అనేక పార్టీలు ఒకటై సీఎంను ఓడించేందుకు ఎన్నో వేషాలు వేస్తున్నారని అన్నారు. ముందుగా డాక్టర్ బి అంబేద్కర్ విగ్రహానికి మరియు దివంగత డోల సీతారామనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమిమిగతా 2లో

# కొత్త ఏడాది...కొత్త ఆశల వారధి..!

### చరిత్రకే పరిమితం కానున్న జ్ఞాపకాల దొంతర 2023-యువతకు...రాజకీయాలకు శాసించనున్న 2024-ఎవరికి దక్కేనో...కొత్త ఏడాది ప్రతిఫలం..!




విశాఖపట్నం, డిసెంబర్31,మేజర్న్యూస్: ఈ అనంత జగత్తులో శాశ్వతమైనది ఏదైనా ఉందీ అంటే.. అది మార్పు ఒక్కటే. క్యాలెండర్లో రోజులు, నెలలు మారుతూ.. చివరికి కొత్త క్యాలెండర్ మార్చుకోవాల్సిన సమయం వచ్చేసింది. కొత్త ఏడాది కోసం ఎన్నో రోజులుగా ఎదురు చూసిన తీపి జ్ఞాపకాల దొంతర దరి చేరింది. ఊహించని ఘడియలు రానే వచ్చాయి. ఈ నూతన సంవత్సర మొదటి రోజు చూడని ఎంతో మంది కన్నా మనం నిజంగా చాలా అదృష్టవంతులం. ఎన్నో చేదు, తీపి గుర్తులను విడిచిపెట్టి.. ఇక కాలచక్రంలో కలిసిపోతోంది 2023వ సంవత్సరం. చరిత్రలో ఆ ఏడాదికి ఓ పేజీ మాత్రమే పరిమితం. పాత సంవత్సరానికి గుడ్ బై చెప్పి.. కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్కమ్ చెప్పేందుకు అందరూ రెడీ అయిపోయారు. ఆశల పల్లకి మోసుకొస్తున్న కొత్త సంవత్సరం 2024 వైపు అందరూ కోటి కాంతుల కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది ఎవరికి అనుకూలమో...ఎవరికి ప్రతి కూలమో కాలమే నిర్ణయిస్తుంది. గతేడాది ఎవరూ ఊహించని విధంగా రాజకీయాల్లో పెద్ద సంచలనాలే నమోదయ్యాయి. మహా మహా ఉద్దండులే అనుకున్న వారంతా మట్టి కరిచారు. ఆ పార్టీలో అధికార దన్ను ఉందనుకున్న వారంతా గుట్టు చప్పుడు కాకుండా పార్టీ మారిపోయారు. పార్టీ పదవుల కోసం వెంపర్లాడే వారు గోతి కాడ నక్కల్లా కాచుక్కూర్చున్నారు. అధికార పార్టీకి 2023 లో చేద్దామనుకున్న ఎన్నో కలలు కల్లలుగానే మిగిలిపోయాయి. అందులో ప్రధానంగా రాజధాని మార్పు అన్న విషయంలో అధికార పార్టీ చేసేది లేక చేతులెత్తేసింది. మరి కొత్త సంవత్సరంలోనైనా ఆ పార్టీ అనుకున్నది అనుకున్నట్టుగా జరుగుతుందో లేదో ఊహించుకోవాల్సిందే. ఇక ప్రతిపక్ష పార్టీకి మాత్రం గతేడాది చివర్లో ఆ పార్టీ అధినేత జైలుకు వెళ్లడం అస్సలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ గడ్డు పరిస్థితి నుంచి బయట పడేందుకు ఉత్తరాంధ్రలో యువగళం ముగింపు సందర్భంగా నవశకం పేరిట భారీ బహిరంగ సభతో కాస్త పార్టీలో ఊపు

### కొత్త సంవత్సరం..

# దారుణంసీఎం జగన్కు ఆఖరి సంవత్సరం

### జీవో 512 -ఇదో 'చెత్త' పాలన

### బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, డిసెంబర్31, మేజర్న్యూస్: జనవరి ఒకటో తేదీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆఖరి నూతన సంవత్సరం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఎద్దేవా చేశారు. ఆయనకు అధికారం పోయే రోజులు దగ్గరపడ్డాయని, ఎమ్మెల్సీ వంశీకృష్ణకి జగన్ రెడ్డి అన్యాయం చేశారని ఆరోపించారు. ఆదివారం నగర పార్టీ కార్యాలయంలో విష్ణు మీడియాతో మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోరాట పటిమ చూపించారని, వైసీపీని వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చన్నారు. కనీసం ఎమ్మెల్యేలకు కూడా ఏళ్ల తరబడి అపాయింట్ మెంట్ ఇవ్వని జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో నంబర్ 512పై న్యాయవాదులంతా నిరసన తెలియజేస్తుంటే జగన్ కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

**మూడు నెలల తర్వాత ఆ జీవోను రద్దు చేస్తాం**

మూడు నెలల తర్వాత తాము అధికారంలోకొస్తామని, అప్పుడు ఆ జీవోను రద్దు చేస్తామని విష్ణుకుమార్ రాజు హామీ ఇచ్చారు. చెత్తపై పన్ను విధించిన సీఎం జగన్ కు విశాఖలో పేరుకుపోయిన చెత్త కుప్పలు, పారిశుద్ధ్య కార్మికుల మిగతా 2లో

# 17 ఏళ్ల బాలికపై 10 మంది గ్యాంగ్ రేప్...!

### విశాఖ నగరంలో దారుణ ఘటన
### రహస్యంగా విచారణ చేస్తున్న పోలీసులు
### రేప్ తరువాత భయంతో విశాఖ నుంచి పరారయిన యువతి
### తండ్రి మిస్సింగ్ కేసు నమోదుతో వెలుగుచూసిన ఘటన

విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్న్యూస్ : విశాఖ నగరంలో దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ యువతి పై ఏకంగా 10 మంది గ్యాంగ్ రేప్ చేసిన ఘటన కలకలం రేపింది. మూడు, నాలుగు పట్టణాల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఘటన జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. దీనిపై అత్యంత రహస్యంగా విచారణ చేసిన పోలీసులకు వాస్తవాలు తెలిసి ఉలిక్కిపడ్డారు. నగరంలో యువత ఇంత దారుణంగా ఉంటున్నారా అని పోలీసులు నిర్ఘాంతపోయారు. అయితే సంఘటన తర్వాత బాధితురాలు భయంతో విశాఖ విడిచి వెళ్లినట్టు పోలీసులు గుర్తించి ఆమెను తీసుకొచ్చే పనిలో పడ్డారు. బాధితురాలి తండ్రి ఇచ్చిన మిస్సింగ్ కేసు నమోదు చేయ్యడంతో వెలుగు చూసిన ఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే..విశాఖ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్



గురైన ఆ యువతి ఆర్కే బీచ్ కి చేరుకొని కన్నీటిపర్యంతమైంది. తన బాధను ఎవరికి ఎలా చెప్పుకోవాలో తెలీక కుమిలిపోయింది. ఆగని కన్నీటి ధారను తుడుచుకుంటూనే లోలోన విలపించడం ప్రారంభించింది. అదే బీచ్లో సందర్శకులకు ఫోటోలు తీసే ఓ ఫోటోగ్రాఫర్ ఆమెను గమనించి ఓదార్చినట్టు నటించాడు... నేనున్నానంటూ నమ్మించి స్నేహితుల గదికి తీసుకువెళ్లాడు. ఆ గదిలో ఫోటోగ్రాఫర్ తో పాటు మరో మిగతా 2లో

# కొత్త ఏడాది సుఖ సంతోషాలివ్వాలి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



విశాఖపట్టణం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో హాయిగా జీవించాలని.. ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ఆకాంక్షించారు. అంతా మంచి జరగాలని.. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకోవాలని.. మరెన్నో విజయాలను అందుకోవాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరంలో అటు రాష్ట్రం నుంచి ఇటు జిల్లా యంత్రాంగం మిగతా 2లో

# స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రభుత్వం దోబూచులాట...!

### ఇలాంటి పార్టీలను ఉత్తరాంధ్ర ప్రజలు సమర్థించరు
### ఆలస్యమైనా ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్కు ప్రాధాన్యత ఇవ్వండి
### సీఎం జగన్కు మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ ఘాటు లేఖ

విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్న్యూస్ :విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం దోబూచులాడుతోందని మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ పేర్కొన్నారు. ఇలా వ్యవహరించే పార్టీలను ఉత్తరాంధ్ర ప్రజలు సమర్థించరని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సీఎం జగన్ మోహన్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖలోని సారాంశం ఆయన వ్యాఖ్యల్లోనే....విశాఖ స్టీల్ కర్మాగారం, ఐదారు దశాబ్దాల క్రితం, ఉత్తరాంధ్ర ప్రజలు ఉద్యమాలు చేయడం కారణంగా వచ్చిన ప్రాజెక్టు. అప్పటిలో, ఏడుగురు రాష్ట్ర ఎంపీలు వారి పార్లమెంట్ సభ్యత్వం వదులుకుంటామని ఒత్తిడి పెట్టిన తర్వాత, కేంద్రం లొంగి విశాఖలో స్టీల్ ప్లాంట్ నిర్మించడానికి ఒప్పుకుంది. విశాఖ స్టీల్ వలన, వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, ఈ ప్రాంతంలో ఎన్నో విధాలుగా పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. అటువంటి ప్లాంటును ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రయివటైజ్ చేసే నిర్ణయం ఇక్కడి ప్రజలకు




వెన్నుపోటు వంటిది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, విశాఖ స్టీల్ ప్రభుత్వరంగం లోన ఉంటుందని నమ్మించి, సుమారు 20,000 ఎకరాలను రైతుల వద్ద నుంచి, అప్పటి భూసేకరణ చట్టం క్రింద సేకరించింది. ఆ కారణంగా విశాఖ స్టీల్ ను ప్రైవేట్ చేయడం చట్ట విరుద్ధం అవుతుంది. ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన పాత్ర ఉండటం దృష్టిలో పెట్టుకుని, ఇప్పటికే ప్రైవేటు కంపెనీలకు అప్పగించకూడదని, కేంద్రాన్ని నిలదీసే బదులు, మీ ప్రభుత్వం మౌనం వహించడం తగదు. విశాఖ స్టీల్ ప్రయివటైజ్ చేసిన మిగతా 2లో

# నిర్బంధం ఆపి ,కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే వైసీపీ ప్రభుత్వ పతనం తప్పదు...

### కార్మిక ప్రజాసంఘాలు హెచ్చరిక.

విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి, మునిసిపల్ ,సర్వ శిక్ష అభియాన్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం నిర్బంధం ఆపి వీరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు నగరంలో కార్మిక ప్రజాసంఘాలు భారీ సంఘీభావ ప్రదర్శన నిర్వహించాయి. సరస్వతి పార్క్ నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు జరిగిన ప్రదర్శన అనంతరం సభ జరిగింది.సభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి అధ్యక్షత వహించారుసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం మన్మధ రావు , ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ అంగన్వాడి , మునిసిపల్ , సర్వ శిక్ష అభియాన్ కార్మికులు దీర్ఘకాలంగా తమ సమస్యలపై ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ప్రజా ప్రతినిధులకు వినతులు ఇచ్చారు.వివిధ రూపాల్లో ఆందోళనలు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో తప్పని స్థితిలో సమ్మెకు దిగారు. దీనికి రాష్ట్ర వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే ఈ సంఘాల రాష్ట్ర నాయకులతో చర్చలు జరపాలి. సమస్యలు వెంటనే పరిష్కరించాలి. కార్మికులపై నిర్బంధం నిలిపివేయాలి. లేనిపక్షంలో జగన్ ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారుఅంగన్వాడీల



సమస్యలు పరిష్కరించకుండా సెంటర్ల తాళాలు పగలగొట్టించి వర వారితో పని చేయించి ప్రభుత్వం కార్మికులను రెచ్చగొట్టడం సరికాదన్నారు. దౌర్జన్యం ద్వారా ప్రభుత్వం పాలన సాగిస్తుందా అని ప్రశ్నించారు. కనీస వేతనం 26,000, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం గ్రాడ్యుటీ చెల్లింపు వంటి ప్రధాన సమస్యలు వెంటనే ప్రభుత్వం అంగీకరించాలని డిమాండ్ చేశారుసమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను అరెస్టులు చేయించి స్టేషన్లో నిర్భందిస్తున్నారు. అక్రమ కేసులు పెడుతున్నారు. నాయకులను గృహ నిర్బంధం చేస్తున్నారు.ఇతర కార్మికులను ఉసిగొల్పుతున్నారు. కార్మికుల పైన ప్రజా ఉద్యమాల పైన నిర్బంధం ప్రయోగించిన ఏ ప్రభుత్వము బ్రతికి బట్ట కట్టలేదని జగన్మోహన్ రెడ్డి గ్రహించాలి. నిర్భంధం మిగతా 2లో

### అభివృద్ధి బాటలో విజయనగరం

# జిల్లా ప్రజల కల నెరవేర్చిన 2023

### ఈ ఏడాదిలో 34 పథకాలతో రూ.2,661 కోట్లు లబ్ధి

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం,బ్యూరోడిసెంబర్ 31 : (మేజర్ న్యూస్):అభివృద్ధి సంక్షేమ కార్యమాలతో విజయనగరం జిల్లా పురోభివృద్ధిలో దూసుకుపోతోందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా చరిత్రలో 2023వ సంవత్సరం సువర్ణాక్షరాలతో నిలిచి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , ఈ ఏడాది జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చిరస్థాయిగా నిలిపి ఉంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారని చెప్పారు. ఇది జిల్లా చరిత్రలో మేలు మలుపని, అభివృద్ధికి వరమని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల నుండి జిల్లా వాసులు కంటున్న కలను సాకారం చేస్తూ, ప్రభుత్వ వైద్య కళాశాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం, జిల్లా అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ వైద్య కళాశాల ఏర్పాటుతో జిల్లా వాసులకు అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి కేంద్ర మంత్రితో కలిసి, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయడం మేలు మలుపని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో నిత్యం అండగా ఉండే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లాలో పర్యటించి, కంటకాపల్లి రైలు ప్రమాద బాధితులను ఓదార్చి, వారికి ఆపన్న హస్తం అందించారని చెప్పారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం మిగతా 2లో

# జగనన్న సుభిక్ష పాలన ఫలితాలు అందిపుచ్చుకోవాలి

### ప్రజలంతా ఆనందమయంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ కమిషన్ నెంబర్ జయమని ఆకాంక్ష

పార్వతీపురం,డిసెంబర్31(మేజర్న్యూస్) పార్వతీపురం నియోజకవర్గం కాకుండా ఉమ్మడి విజయనగరం జిల్లా వాసులకు ఆమె పరిచయము అవసరం లేని వ్యక్తి. అధికారం ఉన్న లేకపోయినా ఒకే మాదిరి సున్నితత్వం కలుపుగోలుతనంతో అందరినీ ఇట్టే ఆకట్టుకునే వ్యక్తిత్వం ఆమె సొంతం.పార్వతీపురం నియోజకవర్గం డిలిమిటేషన్ తరువాత మొదటి ఎస్సీ ఎమ్మెల్యే మన సవరపు జయమణి అన్న విషయం అందరికీ తెలిసిందే. పదవులతో సంబంధం లేకుండా తన పని తాను చేసుకుంటూ ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చిన మహిళగా జిల్లాలో పేరుతో పాటు నియోజకవర్గంలో మంచిపట్టును సాధించుకున్నారు. పార్వతీపురం పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో ఆమె కంటూ అనుచర వర్గం ఓట్ బ్యాంకు పుష్కలంగా పదవిలో ఉన్నప్పుడు తాను చేసిన సేవలు గాను సంపాదించి పెట్టుకున్నారు పార్టీలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా ఆమెకు పార్వతీపురం నియోజకవర్గంలో స్థాయికి తగ్గ ప్రజల మద్దతు ఉందని చెప్పక తప్పదు. నూతన ఏడాది సందర్భంగా ఆమెను కలిసినప్పుడు ఆమె నోటి వెంట వచ్చిన పలుకులను అక్షర రూపంలో చూద్దాం. ముందుగా అందరికీ నూతన శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజానీకానికి అధికారులకు ప్రజాప్రతినిధులకు మరింత ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరంలో మరిన్ని శుభాలు జరగాలని కుటుంబాల ఆర్థిక పరిపుష్టి కలిగి నిత్య నూతన ఉత్సాహంతో ముందుకు పోవాలని ఆకాంక్షించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి వర్గాలు కూడా అందిపుచ్చుకుని ఆనందంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో తన హయాంలో వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముఖ్యంగా మారుమూల గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు గ్రామాల్లో సిసి రోడ్లు కాలువలు తోపాటు రైతాంగ ప్రయోజనానికి సంబంధించి చెక్ డ్యాములు నిర్మాణం చేపట్టడంతో సాగు అవకాశాలు మెరుగుపడ్డాయని గుర్తు చేశారు. పార్వతీపురం కేంద్రంగా ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవన నిర్మాణం తన హయాంలో జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆసుపత్రి ద్వారా కొన్ని వందల గ్రామాలకు వైద్య సౌకర్యం పూర్తిస్థాయిలో అందుతుందని అన్నారు. అప్పటి పరిస్థితుల బట్టి పార్వతీపురం పట్టణానికి మెరుగైన తాగునీటి సౌకర్యం అందించే అవకాశం దక్కిందని తెలిపారు. ఏది ఏమైనా ఐదేళ్ల ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యేగా తాను చేపట్టిన మిగతా 2లో




## కొత్త ఏడాది...కొత్త ఆశల వారధి..!

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చినా దాన్ని ఎంత వరకూ నిలుపుకుంటారో అన్నది వేచి చూడాలి. ఇక యువత కోసం చెప్పుకోవాలంటే నిరుద్యోగం వారిని తీవ్రంగా వెంటాడుతోంది. వైసీపీ ప్రభుత్వం కొలువు దీరిన కొత్త సంవత్సరంలోనే కార్యదర్శుల పోస్టులకు నోటిఫికేషన్లు రావడంతో అప్పట్లోనే దాదాపు 1.10 లక్షల మంది ఆయా ఉద్యోగాల్లో కొలువుదీరారు. అప్పటి నుంచీ ఒక్క ప్రభుత్వ ప్రకటనా లేక అల్లాడిపోతున్నారు. తాజాగా గ్రూపు 1, 2 నోటిఫికేషన్లు వచ్చినా ఆశించిన స్థాయిలో పోస్టుల సంఖ్య లేకపోవడంతో...డీఎస్సీ కోసం నిరీక్షించే వేలాది మంది అభ్యర్థులు ఈ ప్రభుత్వంపై గుర్రుగానే ఉన్నారు.

## రాష్ట్ర సంక్షేమంపై ప్రభుత్వ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

రాజేశ్వరరావు ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరగిరాయుడు స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ లక్ష్మీనారాయణ ఎంపీటీసీ వైస్ ఎంపిపి కోట అప్పారావు మండల అధ్యక్షులు కనితి కృష్ణారావు ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ స్వామి కనితి సత్తిబాబు డిటి శ్రీనివాసరావు పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరమ్మ పోలాకి మండల యువజన నాయకులు రెంటికోట త్రినాధరావు సర్పంచులు వై వి రమణ చింతు రాఘవ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దారుణంసీఎం జగన్‌కు ఆఖరి సంవత్సరం

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన కనిపి0చకపోవడం విచారకరమన్నారు. ఆయన చెత్త పాలనకు ఇదో నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో చెత్త శుభ్రం చేస్తున్నట్టు కొంతమంది ఫొటోలకు ఫోజులిస్తున్నారని, దానివల్ల ప్రజలకేమీ ఉపయోగం లేదని, చెత్త సమస్యపై తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ ముఖ్యమంత్రికి పబ్లిసిటీ పిచ్చి ఎక్కువ-అభివృద్ధిపై ఆలోచన తక్కువని మండిపడ్డారు. కోడిగుడ్లపైనా సీఎం జగన్ స్టిక్కర్లు వేస్తున్నారని, ఇంత అరాచక పాలన చూస్తున్నా సిగ్గు లేకుండా జగన్ మళ్లీ ఓట్లు అడగడానికి రావడం దారుణమన్నారు. ఈసారి వైసీపీకి ఓటేయొద్దని, రాష్ట్ర భవిష్యత్తు, పిల్లలు, నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని ప్రజల్ని కోరారు. కనీసం ఈ మూడు నెలలైనా అరాచకాలు ఆపాలని, వాట్సాప్ మెసేజ్ చేసినా పోలీసులు అరెస్టు చేస్తున్నారని, కొత్త సంవత్సరం నుంచైనా జగన్ మారుతారని భావిస్తున్నట్టు విష్ణుకుమార్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజలతో పాటు సీఎం జగన్ కి కూడా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## 17 ఏళ్ల బాలికపై 10 మంది గ్యాంగ్ రేప్...!

(మొదటి పేజీ తరువాయి)

ఏడుగురు యువకులు కలిసి యువతిని కొట్టి బలవంతంగా రెండు రోజులపాటు అత్యాచారం చేశారు. ఇక అక్కడే ఉంటే తన పరిస్థితి ఊహించుకుని ఆందోళన చెందిన ఆమె ఎట్టకేలకు వారి చెర నుండి తప్పించుకుని అక్కడ నుండి పారిపోయింది. ఇదిలా ఉండగా కుమార్తె కనిపించకపోవడంతో ఆమె తండ్రి సురేష్ బెహ్రా ఫోర్తు టౌన్ పోలీసులకు డిసెంబర్ 17న ఫిర్యాదు చేయగా, 18న పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎట్టకేలకు పోలీసులు ఆమె ఆచూకీని ఒడిశాలోని ఆమె గ్రామంలో గుర్తించడంతో ఈ గ్యాంగ్ రేప్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఆదివారం అందించిన వివరాలతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాస్తవాలను సాక్ష్యాలను సేకరించే పనిలో పడ్డారు. నిందితుల కోసం పోలీసులు బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా ఈ కేసును డీసీపీ శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నట్టు తెలిసింది. నాలుగో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త ఏడాది సుఖ సంతోషాలివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి జిల్లా ప్రజలకు ఎన్నో రకాల ఉత్తమ సేవలు అందాయని.. ఈ కొత్త ఏడాదిలో అంతకు మించి ఉత్తమమైన సేవలు అందుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలోని ఉద్యోగులు, సామాన్య ప్రజలు వారి లక్ష్యాలు సాధించేందుకు.. మరెన్నో మైలు రాళ్ళు దాటేందుకు 2024 సంవత్సరం సరికొత్త వేదిక కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రభుత్వం దోబూచులాట...!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంకోచించకుండా వ్యతిరేకిస్తుందని ఉత్తరాంధ్ర ప్రజలు ఆశించారు, కాని ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి చూపించడం బాధాకరంగా ఉంది. ఉత్తరాంధ్ర ప్రజల ఉద్దేశాలను గౌరవించని రాజకీయ పార్టీలను, ఇక్కడి ప్రజలు సమర్థించరని గుర్తించాలి.

విశాఖ స్టీల్ ఆర్థికంగా బలహీనపడటానికి ముఖ్యమైన కారణం, కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ కు కావలసిన స్వంత ఇనుప గనిని ఏళ్ల తరబడి కేటాయించకపోవడం. అదే కేంద్రం, గత తొమ్మిది సంవత్సరాలలో, ప్రైవేటు కంపెనీలకు విచ్చలవిడిగా బిలియన్ల డాలర్ల మూల్యం ఉన్న వందలాది గనులను తక్కువ ధరలకు ధారాదత్తం చేసినా, విశాఖ స్టీల్ కు మాత్రం ఇనుపగనిని ఇవ్వకపోవడం, ప్రైవేటు కంపెనీల మీద కేంద్రం చూపిస్తున్న అత్యంత వ్యామోహానికి ఋజువు. అదీకాక, కేంద్రం విశాఖ స్టీల్ కు కొద్దిగా ఆర్థిక సహాయం కూడా చేసి ఉంటే, ప్లాంట్ ఎప్పుడో లాభాల లోనికి వచ్చి, సమస్యలు లేకుండా మిగిలిన స్టీల్ ప్లాంటులతో పోటీ చేసే స్థితిలో ఉండేది. కొన్ని రోజుల క్రింద, తనే ఆర్థిక సహాయం చేయడం బదులు, కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ ను పునరుద్ధరించడం కోసం, ఒత్తిడి పెట్టి జిందాల్ స్టీల్ కంపెనీ తో ఒప్పందం చేయించి, ప్లాంటును ప్రయివటైజ్ చేయడంలో మొదటి అడుగు తీసుకుంది. అదే జిందాల్ స్టీల్ కంపెనీకి కేంద్రం ముందే స్వయం ఇనుపగనిని ఇచ్చి, వైజాగ్ స్టీల్ పట్ల వివక్షణ చూపించింది. ఆ విషయంలో మీ ప్రభుత్వం మౌనం వహించడం చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఆలస్యమైనా, ఇప్పుడైనా మీ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్ కు ప్రాధాన్యత ఇచ్చి, విశాఖ స్టీల్ ను ప్రైవేటు కంపెనీకి అప్పగించకూడదని, ప్లాంటుకు కావలసిన స్వంత ఇనుప గనిని తత్క్షణం కేటాయించాలని, ప్రత్యేకమైన ఆర్థిక సహాయం అందించి విశాఖ స్టీల్ ను పెంపొందించాలని, కేంద్రాన్ని డిమాండ్ చేయాలని నా విజ్ఞప్తి అంటూ ముగించారు.

## జగనన్న సుభిక్ష పాలన ఫలితాలు అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు ఫలితంగా నేటికీ ఏ గ్రామంలో అడుగుపెట్టిన ప్రజలు తనను గుండెల్లో గుర్తు ఉంచుకొని ఆదరించడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. కొన్ని పనుల పూర్తి చేయడానికి అప్పటి పరిస్థితులు అనుకూలించక అర్ధాంతరంగా ఆగాయని అందులో భాగంగానే హడారుగడ్డ వంతెన నిర్మాణం ఒకటని అది కూడా పూర్తి అయితే మరింత ఆనందాన్ని ఇచ్చేదని తెలిపారు. చివరగా రానున్న ఎన్నికల దృష్ట్యా మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజాధరణ మద్దతు బాగా ఉందని ఎన్నికలవేళ టికెట్ల కోసం ఎవరికి వారు తమ వంతు ప్రయత్నాలు చేయడం సహజమేనని అందులో భాగంగానే తాను కూడా టిక్కెట్టును ఆశిస్తున్నానని అధినేత జగన్మోహన్ రెడ్డి జోన్ పరిధి నాయకగణం గతంలో తాను చేసిన పాలనా కాలంలో పనితనాన్ని ప్రజల్లో పొందిన గుర్తింపును అధిష్టానం గ్రహించి అవకాశం ఇస్తే తప్పక పోటీ చేస్తానని తన మనసులో మాటను బయటపెట్టారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో టికెట్ ఆశించడం సబబే అయినప్పటికీ ఆర్థిక ఇతర కోణాల్లో తట్టుకోగలరా అని ప్రశ్నించినప్పుడు ఆమె చిరునవ్వు నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ప్రజల అభిమానము పార్టీ అండదండలు సహకరిస్తే అన్ని కోణాల్లోనూ నిలదొక్కుకోవడం ఏమంత సాధ్యం కాకపోదని అలా అని అందరి మాదిరి ఇబ్బందిగా కేవలం ఫైసల్ తోనే పదవిలో వస్తుందన్న నమ్మకం తనకు లేదని ఒకంత ప్రజల మద్దతు మరింత దైవానుగ్రహం

## నిర్బంధం ఆపి ,కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే వైసీపీ ప్రభుత్వ పతనం తప్పదు...

(మొదటి పేజీ తరువాయి)

తక్షణమే నిలిపివేయాలి. లేనిపక్షంలో గత పాలకులకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పట్టక తప్పదని హెచ్చరించారు. వీరికి సమాన పనికి సమాన వేతనం, రెగ్యులరైజేషన్ వంటి ప్రధాన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారుకాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం అంగీకరించింది. సర్వ శిక్ష అభియాన్ కార్మికులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఐద్వా జిల్లా అధ్యక్షులు బి పద్మ, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు బి పుష్పలత , పి వో డబ్ల్యూ జిల్లా కార్యదర్శి రోహిణి, ఏఐటియుసి జిల్లా నాయకులు పడాల రమణ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటరెడ్డి ,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.వామనుమూర్తి, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అప్పలరాజు ,ముఠా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బారావు ,స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జె.రామకృష్ణ, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి శ్రీనివాసరావు ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. అనసూయ ,తోపుడుబండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు పి మూర్తి, హెచ్పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి.హరి గోడౌన్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఏ .నాయుడు ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే .సంతోష్ కుమార్, కెవిపిఎస్ జిల్లా నాయకులు వై. రాజు, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు తిరుపతిరావు ,లక్ష్మి ఎంవీఎస్ఎస్ జిల్లా నాయకులు లక్ష్మీ, భారత్ బచావో కన్వీనర్ శ్రీనివాసరావు, హాస్పిటల్స్ యూనియన్ నాయకులు పి. వెంకట్రావు తదితరులు మాట్లాడుతూ అంగన్వాడి,ఐ మునిసిపల్ ,సర్వ శిక్ష అభియాన్ కార్మికులు ఒంటరిగా లేరని వీరికి జిల్లాలోని కార్మికులు, ప్రజాసంఘాల పూర్తి మద్దతు ఉన్నదని రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం వీరి సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెలను విరమింపజేయాలని, లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేయక తప్పదని హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వీరి అభిమానం కోరుకుంటుందా లేదంటే రాబోయే ఎన్నికల్లో రాజకీయ మూల్యం చెల్లించుకుంటుందో జగన్ ప్రభుత్వం తేల్చుకోవాలని డిమాండ్ చేశారు.

### అభివృద్ధి బాటలో విజయనగరం

## జిల్లా ప్రజల కల నెరవేర్చిన 2023

(మొదటి పేజీ తరువాయి)

చుట్టి, రాష్ట్రాన్ని విద్యాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దారని కొనియాడారు. జిల్లాలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లాలోని వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఒక్క ఈ ఏడాది కాలంలోనే జిల్లాలో 34 పథకాలను అమలు చేయడం ద్వారా, సుమారు సుమారు రూ.2,661 కోట్ల రూపాయల మేర లబ్ది చేకూర్చడం జరిగిందని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా దాదాపు 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా ఇంటివద్దనే అందించామని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా పేదల ఇంటి వద్దకే అత్యున్నత వైద్యాన్ని అందించి, వేలాదిమందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలను అందించామని తెలిపారు. జనవరి రెండవ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం మొదలు అవుతుందని వెల్లడించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆరోగ్య శ్రీ పరిమితిని రూ .5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. దీనివల్ల లక్షలాదిమంది పేదలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. అలాగే దేశానికి ఆదర్శంగా మన రాష్ట్రంలో శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష ద్వారా భూముల రీ సర్వే చేయడం జరుగుతోందని చెప్పారు. దాదాపు వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ ప్రక్రియ చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్లను రూ.3 వేలకు పెంచి, జనవారిలో అందించనున్నామని తెలిపారు. అలాగే వైయస్సార్ ఆశరా పథకం కింద జనవరి 23న, వైయస్సార్ చేయూత పథకం కింద ఫిబ్రవరి 5న లబ్ధిదారులకు నాలుగో విడత నిధులను జమ చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలలో దాదాపు 99 శాతం పూర్తి చేయడం ద్వారా ముఖ్యమంత్రి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇళ్ల స్థలాలను, ఇళ్లను మంజూరు చేశామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టం జరిగిందనీ తెలిపారు. పంట పొలాలకు సాగునీరు, త్రాగునీరు అందించే లక్ష్యంతో, తోటపల్లి, తారకరామ తీర్ధ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తూ, భూ సేకరణ పూర్తిచేసిమని తెలిపారు. ప్రస్తుతం 516 ఈ , ఎన్హెచ్ 130 సిడి జాతీయ రహదారుల నిర్మాణం జోరుగా జరుగుతోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా నిర్వహిస్తూ , వారం లోపే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా, మంత్రి బొత్స సత్యనారాయణ నేతృత్వంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉండి చిత్తశుద్ధి తో కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని వెనుకబాటు తనాన్ని రూపు మాపి, అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా ప్రజలంతా మరోసారి అండగా నిలవాలని జెడ్పీ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు కేవీస్ శివరామరాజు, పి శ్రీరాములు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ బరిలోకి నాగమణి

**ఆనందపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో, మధురవాడ కు చెందిన నాగోతు నాగలక్ష్మి రానున్న ఎన్నికలలో



స్వ తంత్ర అభ్యర్థిగా ఎన్నికలలో పాల్గొం టానని తెలియజేశారు భీమిలిలోఅయితే ఇప్ప టివరకు భీమిలిలో స్థానికేతరలే భీమిలి అసెంబ్లీ నుండి పోటీ చేయడం వలన వారు స్వలాభాలకే తప్ప ప్రజల సమస్యపై ఎటువంటి పోరాటాలు చేయలేదని చెప్పా రు తనను ఎన్నికలలో గెలిపిస్తే భీమిలి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దానని వేములవలస పువ్వుల మార్కెట్ ని అభివృద్ధి చేస్తానని ఆనందపరంలో డిగ్రీ కళాశా లన్ని ఏర్పాటు చేస్తారని మేజర్ సమస్య అయినా ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేస్తానని స్థానికంగా ఉంటూ ప్రజల బాగోగులు చూసుకుంటానని ఏ సమస్య ఉన్న , తక్షణమే స్పందిస్తానని స్థానికంగానే ఉంటానని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

### డ్రగ్స్, గంజాయి రహిత స్వచ్ఛమైన

## జిల్లాగా అనకాపల్లిని మార్చుకుందాం

### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలైన గంజాయి వంటి డ్రగ్స్ యువ తను నిర్వీర్యం చేస్తున్నాయి. కుటుంబా లను చిద్రం చేస్తున్నాయి, ప్రజల ఆరోగ్యా న్ని దెబ్బతీస్తున్నాయి. విజన్ అనకాపల్లిలో భాగంగా అనకాపల్లి జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత స్వచ్ఛమైన జిల్లాగా మార్చు కుందామనే సంకల్పంతో ఉన్నామ ని ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. గంజాయి వంటి వాటిని నిరోధించి నివారించాలని, ఇవి సమాజ పురోగతికి నిరోధ కాలుగా ఉన్నాయన్నారు. నిర్మూలనకు ప్రజలను భాగస్వాములను చేసి, వివిధ అవగాహణ కార్యక్రమాల ద్వారా చైతన్యవంతుల్ని చేసి పోరాడాల్సిన ఉందన్నారు.

# దేమునిగుమ్మం శ్రీ వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు

### శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ దంపతులు

**అనకాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** స్థానిక దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి కి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ సతీసమేతంగా ఆదివారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, ఎక్స్ ఆఫిసియో సభ్యులు,అర్చకులు యనమండ్ర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. తొలుత మంగళవాయిద్యాల తో తరలి వెళ్లి పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలు, పూలు, పళ్ళు సమర్పించడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర దేవస్థాన చైర్పర్సన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు, ఈవో టి. రాజసులోచన లు వారిని సాదరంగా స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించారు. అర్చకులు శ్రీమాన్ గిరిబాబు, విజయబాబు, ప్రసాద్ లు శాస్త్రోక్తంగా స్వామి వారికి పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఇలా నూకాంబిక అమ్మవారి దేవస్థానం నుంచి తన సోదరుడైన వెంకటేశ్వరునికి పట్టు వస్త్రాలు, సారె తీసుకొచ్చిన విధానం చాలా ఆనందకరమనీ, గతంలో 40 ఏళ్ల క్రితం ఈ రెండు దేవస్థానం ల మధ్య వుండే ఈ సాంప్రదాయాన్ని తిరిగి ప్రారంభించినందుకు శ్రీ నూకాంబిక అమ్మవారి ధర్మకర్తలమండలి ని వారు అభినందించారు. ఇటీవల రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆశీస్సులతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన చైర్మన్ సకల రాజ్యలక్ష్మి, గోవిందరావు దంపతులను, ధర్మకర్త సుంకర వెంకటేశ్వర్రావు ని శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం తరపున చైర్మన్ కొణతాల మురళీకృష్ణ శాలువా కప్పి



సత్కరించారు. సతీసమేతంగా తరలివచ్చిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్తలకు వేదమంత్రాలతో స్వామి వారి ఆశీర్వచనాలు అందించి, సాలువాలు కప్పి, ప్రసాదం అందించారు.

**విజయరామరాజుపేట శ్రీ గౌరీ పరమేశ్వరుల కు పట్టు వస్త్రాలు**

అనంతరం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు విజయరామరాజుపేట శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పట్టువ స్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో విజయరామరాజు పేట గౌరీప రమే శ్వరుల ఉత్సవ కమిటి చైర్మన్ ఆళ్ల రామచంద్రరావు, కార్యదర్శి ఆడారి స్వామి, గ్రామ కమిటి చైర్మన్ ఆళ్ల శివరామ సత్యనారాయణ, ఉత్సవ ప్రతినిధులు ఆడారి శ్రీను, దొడ్డి హరి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి ఉచిత కుంకుమార్చన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి



**పద్మనాభం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో పుప్పాల అప్పన్నబాబు,ఆదినారాయణ ఇంటి ప్రాంగణంలో నూతన సంవత్సరం సందర్భంగా జనవరి ఒకటవ తేదీన విశాఖ కనకమహాలక్ష్మి దేవస్థానం అధికారులు అమ్మవారి ధర్మ ప్రచార మాసోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న ఉచిత కుంకుమార్చనకు అప్పన్న కుటుంబీకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. అయితే ఇప్పటికే మండలంలో ఉన్న 22 గ్రామ పంచాయతీలలో ఈ ఉచిత కుంకుమార్చనపై విస్తృతంగా ప్రచారం చేసారు. ఈ కార్యక్రమానికి అవసరమైన వేదికను, భక్తుల సౌకర్యార్థం టెంట్ లను ఏర్పాటు చేశారు. ఇంటి ఆవరణను మామిడితోరణాలు,అరటి చెట్లు, పూలమాలలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంను భక్తులు విజయవంతం చేయాలని అప్పన్న కుటుంబీకులు కోరారు.

## గుట్టు చప్పుడుగా గుట్కా తరలింపు



**డుంబ్రిగుడ, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఒడిశా రాష్ట్రం నుంచి మండలంలో గుట్కాను వ్యాపారస్తులు తరలిస్తు న్నారు. ఒడిశా రాష్ట్రం నుంచి చటువా మీదుగా జైపూర్ రోడ్డు కూడలి ద్వారా మండలంలో గుట్కాను తరలిస్తున్నారు. ఒడిశా నుంచి గుట్కాను దిగుమతి చేస్తూ ప్రవేటు వ్యాపారస్తులు సొమ్మును చేసుకుంటున్నారు. మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా గుట్కాను తరలిస్తున్నారు. దుకా ణాలను ఆశ్రయంగా చేసుకుని లక్షలాది రూపాయల గుట్కా విక్రయాలు సాగుతున్నాయి. మండ లంలో రాత్రి వేళలో గుట్కాను తరలించి లక్షలాది రూపాయలను వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. గుట్టు చప్పుడుగా సాగు తున్న గుట్కా తరలింపుకు అడ్డుకట్ట వేయాలని గిరిజనులు కోరుతున్నారు.

# వైయస్సార్ నూతన పెన్షన్ పెంపు రూ.3 వేలు

### - అవ్వ తాతలకు జగన్ నూతన సంవత్సర కానుక
### - నేడు పెన్షన్ పంపిణీకి సర్వం సిద్ధం
### - 66.34 లక్షల మంది పెన్షనర్లకు రూ.1968 కోట్లు విడుదల

**దేవరాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామి ప్రకారం పెన్షన్ మొత్తాన్ని క్రమంగా మూడు వేల వరకు పెంచుకుంటూ పోతామని మాటకు కట్టుబడి వైయస్ఆర్ పెన్షన్ కానుక రూ.2750 నుండి రూ. 3000 లు నేటి నుంచి 66.34 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడి చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు, పెన్షన్ పొందుతున్న అవ్వ తాతలకు, అక్క చెల్లెళ్లకు, పేదలందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. డిసెంబర్ నెల పెన్షన్ మొత్తాలను జనవరి 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే, వారి చేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృఢ సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో జనవరి ఒకటి నుండి 8 వరకు పెన్షన్ పెంపు మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనవరి మూడో తేదీన కాకినాడలో జరుగు పెన్షన్ పెంపు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. సోమవారం (నేడు) తెల్లవారు జాము నుంచి వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ మేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ. 1968 కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేసిందని తెలిపారు. ఈ మొత్తాలను గ్రామ, వార్డు సచివాలయాలకు పంపిణీ చేశామని, సచివాలయాల ద్వారా వాలంటీర్లు



పెన్షనర్లకు వారి ఇంటి వద్ద, నరుగా పెన్షనర్ల చేతికి పెన్షన్ మొత్తాలను అందచేస్తారని అన్నారు. ఇందుకోసం 2.66 లక్షల మంది వాలంటీర్లు సిద్దంగా వున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు పెన్షన్ అందచేసే సందర్భంలో గుర్తింపు కోసం ఆధార్ నిర్ధారిత బయోమెట్రిక్, ఐరిస్, ముఖ ప్రమాణీకరణ విధానాలను అమలు చేస్తున్నామని, అలాగే ఆర్‌బిఐఎస్ విధానంను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెన్షన్ మొత్తాలను ఐదు రోజుల్లో నూరుశాతం పంపిణీ పూర్తి అయ్యేలా వాలంటీర్లను ఆదేశించామని అన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో 15వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీలు భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల డిఆర్‌డిఏ కార్యాలయాల్లోని కాల్ సెంటర్ల ద్వారా పెన్షన్ల పంపిణీని పర్యవేక్షిస్తామని తెలిపారు.

## ఎట్టకేలకు నకిలీ బెల్లం తయారీ యూనిట్ పై కేసు?



**రావికమతం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా నకిలీ బెల్లం తయారు చేస్తున్న యూనిట్ పై అనకాపల్లి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ బి రవికుమార్ చర్యలకు ఉపక్రమించారు. మండలంలో పిల్లవాని పా లెం మట్టవానిపాలెం తదితర గ్రామాల్లో గత కొంతకాలంగా నకిలీ బెల్లం తయా రు చేస్తున్నారు. బెల్లం తయారీకి చెరుకు రసం మాత్రమే ముడి సరుకు. ఇది ఏడాదికి ఒక సారి మాత్రమే రైతులు పండిస్తారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కారు చౌకగా కిలో 20 నుంచి 22 రూపాయల దొరికే నల్ల బెల్లం ఇక్కడ కు దిగుమతి చేసుకుంటున్నారు. దీనిని నీటితో కలిపి బెల్లం పానకం తయారు చేసి దీనిలో పంచదార కలిపి మరిగించి తిరిగి బెల్లంగా మార్చుతారు బెల్లం గట్టిపడి బరువు పెరగడానికి కాల్షియం కార్బోనేట్ , తెలు పు రంగు రావడానికి సోడియం బై కార్బోనేట్ రసాయనాలు కలుపుతున్నారు. దీనిని ఒక కిలో బెల్లపు దిమ్మలుగా తయారుచేసి మార్కెట్లో కిలో 50 రూపాయల చొప్పున అమ్ముతున్నారు ఈ విధానంలో తయారీదారులకు అధిక లాభాలు రావ డంతో ఏడాది పొడుగునా ఇక్కడ బహిరంగంగా బెల్లం తయారవుతుంది. ఈ ప్రక్రియలో ఉపయోగించే రసాయనాల వలన, కర్ణాటక నుంచి దిగుమతి చేసుకు న్న నల్ల బెల్లం ఉపయోగించడం వలన ఆరోగ్యానికి హానికరమని అనకాప ల్లి ఫుడ్ ఇన్స్పెక్టర్ బి రవికుమార్ కు ఫిర్యాదులు అందడంతో ఆయన కాటంరెడ్డి శేషు కు చెందిన బెల్లం తయారి యూనిట్ ను తనిఖీ చేసి ఇక్కడ తయారవుతున్న బెల్లాన్ని మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేసి తుంపాల లో ఉన్న షుగర్ కేన్ రీసెర్చ్ సెంటర్ కు పంపారు. ఇక్కడ నుంచి నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసు కుంటామని రవికుమార్ తెలిపారు.

## పించన్ల పెంపు పై మరో అడుగు ముందుకు

### - జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడు
### - అవ్వ, తాతల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే జగన్ లక్ష్యం



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** పించన్లను క్రమము గా మూడువేలరూపాయ లువరకు పెంచుకుంటూ వెళతాంఅని చెప్పిన మాట, ఇచ్చిన హామీని నిలబె ట్టు కుంటూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2750 రూపా యలనుండి, మూడు వేల రూపా యలు పించన్లను పెంపుదల చేయ డం జరిగిందని ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రావివలస గ్రామం లో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ నూతనసంవత్సర శుభదినాన పించన్లను 250 రూపాయలు పెంచుతూ నెలకు మూడువేల రూపాయలు పెంపుదలచేయడం జరిగిందని పేర్కొన్నారు.అవ్వతాతలు, అక్కచెల్లెమ్మలు,ముఖాల్లో ఆనందం చూడాలనే తపనతో మూడువేల రూపాయలకు పెన్షన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంచడం జరిగిందన్నారు.అదేవిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అర్హులు ఏఒక్కరూ పెన్షన్లకు దూరము కాకూడదు అన్నదిశగా ఆలోచన చేయడం జరిగిందన్నారు.అత్యంత పార దర్శకంగా అర్హులైన ప్రతి ఒక్క రికి పెన్షన్లు మంజూరు చేయ డం జరిగిందని జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడు పేర్కొన్నా రు.ఏకారణం చేతనైన అర్హులైన వారు మిగిలిపోయిన వారికి మరోసారి అవకాశం ఇస్తూ మళ్లీదరఖాస్తు చేసుకుంటే సంబంధిత పత్రాలను ధ్రువీ కరిం చుకుని వారికి కూడా ప్రత్యేకముగా జూలై,డిసెంబర్ నెలలో పించన్లు అందజేయ డం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగ న్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

## 20వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

**- ఆటపాటలుతో సమ్మె కొనసాగింపు**
**- పరిష్కరించేంత వరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగనవాడీల సమ్మె 20వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో ఆదివారము గరుగుబిల్లి మండల కేంద్రంలో అంగన్వా డీలు ఆట,పాట నిర్వహించి తమ పోరాటాన్ని కొనసాగించారు. ఈ సదర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ అంగ న్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి జి జ్యోతి,శ్రామిక మహిళా నాయకులు బి లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్బం ధాన్ని ప్రయోగిస్తుందని ఆందో ళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరి ష్కరించాలని లేనియెడల మూడో తేదీన పార్వతీపురం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడ తా మని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేస్తు న్నప్పటికీ అంగన్వా డీలు పట్టుదలగా ఉద్యమాన్ని కొనసాగించడంపట్ల అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ గౌరమ్మ, ఎం సావిత్రి, జి హైమావతి, టి లక్ష్మి, అచ్చి య్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నుండి 100 మంది చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థలో చేరిక



**విజయనగరం టౌన్, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై .యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వై.యస్సార్.సి.పి.నెల్లిమర్ల నగర పం చాయతీ యువజన అధ్యక్షులుగా నియమితులైన కారు కొండ హరీష్ 100 మం ది యువజన కార్యకర్తలుతో కలిసి బైక్ ర్యాలీతో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ను మర్యాద పూర్వకం గా ఆదివారం కలిసారు. సిరి హస్ర వారికీ కం డువా కప్పి సత్కరించారు. సిరి సహస్ర తమ సంస్థ ద్వారా చేపట్టిన మంచి మంచి కార్యక్రమాలకు ఆశిక్తులై చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ లో వారు చేరారు.సిరి సహస్ర మాట్లాడుతూ మనం ఏ కార్యక్రమం చేసిన అది పేదవారి జేవనొపాధికి ఉపయోగ పడేలా ఉండాలని అన్నారు. మీకు ఎటువంటి అవసరాలు వచ్చినా కూడా ఈ చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియ జేసా రు. మీరు ఇక ముందు పేదవాడి జీవనోపాధికి ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలనీ వారికీ సూచించారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు టీకా ఒక్కటే మార్గం

**- ఏర్పాట్లు చేస్తున్న పశువైద్య సిబ్బంది**
**- జనవరి 2 నుంచి కార్యక్రమం ప్రారంభం**



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** జాతీయపశు వ్యాధి నియంత్రణ పదకంలో బాగముగా జనవరి2నుండి గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమమును ప్రారంభించేం దుకుమండల పశుసంవర్ధక శాఖ అధికారులు తగుచర్యలు చేపడుతున్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని పశు వైద్యాధి కారులు పేర్కొంటున్నారు. అదేవిధంగా గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగం. వ్యాధి సోకిన పాడిపశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు.దూడ ల్లో మరణాలను తగ్గించి ఆరో గ్యంగా ఎదగడానికి టీకాలు ఉపయోగ పడతాయి. నాలుగు నెలలు దాటిన ప్రతి పసుపుకు విధిగా గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన టీకాలు వేయించాల్సి ఉంది. ఈ మేరకు మండలంలోని ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధిలో పశువులకు టీకాలను వేయడం జరుగుతుందని గరు గుబిల్లి ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి గణపతిరావు, మండల పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ చెప్పారు.

## కబడ్డీతో నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు

**- 20వ రోజుకి చేరిన సమ్మె**



**విజయనగరం కలెక్టరేట్, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ లు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 20 వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక దీక్ష శిబిరం వద్ద కబడ్డీ ఆడి నిరసన వ్యక్తం చేశా రు. కబడ్డీ లో వేతనాలు పెంచాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చెయ్యా లని కూత పెట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి పై డిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ లు సహనాన్ని పరీక్షిస్తుందని, మహి ళలు ఆగ్రహానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గురి కావోద్దని హెచ్చరించారు. మా న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతుంటే సమస్యలు పరిష్కారం చేయకపోగా బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదన్నారు. మేము తాటాకు చప్పలకు భయపడేది లేదని,మా సమస్యలు పరిష్కారం చేసి మా వేతనాలు పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం దిగిరాకుంటే దిగి వచ్చే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుశీల,రాధ, ఉష, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## షిరిడి సాయి ఆలయంలో సుదర్శన హెూమంలు

**- ప్రత్యేక హెూమములు కార్యక్రమం నిర్వహణ**



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయం లో ఆదివారం సుదర్శన హెూమ ములు కార్యక్రమ మును ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా పలు ప్రాంతాలకు చెంది న భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించుకున్నా రు.ఈమేరకుఉదయం సుప్రభాతసేవ,ఆరాధన,తదితరపూ జాకార్యక్రమాలనునిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగ ణంలో సుదర్శనహెూమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెంది న ప్రముఖ యజ్ఞయాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ విఎల్ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో అర్చకులు సత్తె నరసింహాచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వహిం చామని కమిటీ సభ్యులు తెలిపారు.అదేవిధముగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హెూమములు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో పయనించాలి

**నూతన సంవత్సర శుభాకాంక్షలు: మంత్రి బొత్స**

**విజయనగరం బ్యూరో, డిసెంబరు 31, మేజర్‌న్యూస్:** వచ్చే ఏడాదిలో జిల్లాలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంది జిల్లా ప్రజలంతా నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, గత ఏడాది జిల్లా అభివృద్ధిలో మైలురాయి అనదగిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టామని, వచ్చే ఏడాది జిల్లా అభివృద్ధికి మరింత ఆశాజనకంగా వుంటుందని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.

## సామాన్య ప్రయాణికుల విమానం అమృత భారత్ ట్రైన్

**-జిల్లా బిజెపి అధ్యక్షులు ఎన్. ఈశ్వరరావు**



**విజయనగరం టౌన్, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** విజయనగరం రైల్వే స్టేషన్లో రైల్వే శాఖ అధికారులు ఏర్పాటు చేసిన అమృత భారత్ రైళ్లు ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే చీఫ్ ఇంజనీర్, బిజెపి జిల్లా అధ్యక్షులు నడుకుదుటి ఈశ్వరరావు మాట్లాడుతూ నిన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన అమృత భారత్ ఎక్స్ప్రెస్ ట్రైన్ పశ్చిమ బెంగాల్ మాల్దా సిటీ నుండి ప్రారంభమై ఈరోజు విజయనగరం రైల్వే స్టేషన్ చేరుకుంటున్నదనీ అన్నారు. ఈ అమృత భారత్ నాన్ ఏసీ ఎక్స్ప్రెస్ రైలు పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ఛార్జీలతో ప్రయాణం సుగమం చేయడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రైలు నడుస్తుందని ఈ రైలు లో మొత్తం 22 బోగీలు ఉంటాయని అందులో 8 బోగీలు పూర్తిగా సాధారణ జనరల్ బోగీలు అని, 12 బోగీలు రిజర్వేషన్ కంపార్ట్మెంట్ లని మిగిలిన 2 బోగీలు ఇంజన్ లనీ, కావున ప్రజలందరూ తమ ప్రయాణానికి సురక్షిత, సుగమ్యం కోసం ఈ అమృత భారత్ రైళ్లను ఉపయోగించు కోవాలని కోరారు. ఈ రైలు విజయనగరం, విశాఖ మీదుగా రేణిగుంట చేరి బెంగుళూరు వెళ్తుందని అన్నారు. భారత ప్రధాని నరేందర్ మోడీ జీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థిక, సామాజిక, వ్యాపార, రవాణా రంగాలలో దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలనే ఆలోచనలో భాగమే ఈ అమృత భారత్ ట్రైన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ గారు, బిజెపి స్టేట్ సెక్రటరీ రెడ్డి పావని గారు, కుసుమంచి సుబ్బారావు, శివప్రసాద్ రెడ్డి, ఇమంది సుధీర్, బొబ్బిలి శ్రీను రాజేష్ వర్మ, రైల్వే అధికారులు, బిజెపి జిల్లా నాయకులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## అన్నదాత కష్టం అగ్గిపాలు

**- ఉద్దవోలులో అగ్ని ప్రమాదంలో వరిధాన్యం కుప్పలు దగ్ధం**
**- లబోదిబోమంటున్న రైతులు నాలుగు లక్షల మేర ఆస్తినష్టం**



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదంలో మండల పరిధిలోనిఉద్దవోలు గ్రామంలో ఆదివారం పొలంలో కుప్పలు వేసిఉన్న దాదాపు 8 ఎకరాల వరిపంట అగ్నికి ఆహు తయింది. గ్రామాని కి చెందిన గిడిజాల సాంబమూర్తికి చెందిన పొలంలో కుప్పలు వేసిన దాదాపు 5 ఎకరాల వరిపంట అగ్నికిఆహుతి అయింది. అదేవిధంగా చీపురుపల్లి చిన బాబుకు చెందిన మూడు ఎక రాలు వరిపంట కాలిపోతుండ డంతో చూసిన పలువురు పొలంయజమానులకు సమా చారం అందించారు. ఈమేరకు అగ్నిప్రమాదం విషయమును పార్వతీపురం అగ్నిమాపకశాఖ అధికారులకు తెలియజేసిన వెంటనే హుటాహుటిన తరలివచ్చారు.అయితే అగ్ని ప్రమాదం సంభవించిన పొల ముకు అగ్నిమా పకశాఖ వాహనం వెళ్లేందుకు ఎటువంటి రహదారి సౌకర్యం లేకపోవ డంతో అగ్ని మాపకశాఖ అధికారులు వెనుతిరి గారు.అగ్నిప్రమాదంలో మొత్తం వరిపంట అగ్ని కిఆహుతి అవడంతో రైతులు లబోదిబో మంటున్నారు.ఎన్నోవ్యయ ప్రయాసలకు ఓర్చి పండించిన వరిపంట అగ్నికి ఆహుతి అవడంతో రైతులు తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్నిప్రమా దంలో వరిపంట పూర్తిగాకాలి బూడిదవడంతో ఈఏడాది ఎలా బతకాలని రైతులు ఆవే దన వ్యక్తంచేస్తున్నారు.ఈమేర కు ప్రభుత్వం పట్టించుకుని అగ్ని ప్రమాదంలో తీవ్రనష్ట ముకు గురైన రైతులను ఆర్థి కంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో అభివృద్ధి పథంలో జిల్లా

**జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**

**విజయనగరం బ్యూరో, డిసెంబరు 31, మేజర్‌న్యూస్:** జిల్లాలో వివిధ వర్గాల వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు పథకాలు, కార్యక్రమాలతో గత ఏడాది గణనీయమైన పురోగతి సాధించామని, వచ్చే ఏడాది కూడా యీ అభివృద్ధి పథాన్ని కొనసాగిస్తూ మరింత పురోగతి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందుతూ తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడం ద్వారా కొత్త ఏడాది వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్టు నూతన సంవత్సర సందేశంలో పేర్కొన్నారు.

## పేద విద్యార్థులు ప్రపంచ స్థాయి విద్యార్థులతో పోటీపడాలి

**- ఎంపీపీ పైలరాజు**



**రావికమతం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికంగా భారం పడుతున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో చెబుతున్న నిరుపేద విద్యార్థులు భవిష్యత్తు కోసం ట్యాబ్ లు పంపిణీ చేస్తున్నామని ఎంపీపీ పైలా రాజు తెలిపారు మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు శనివారం ఆయన ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థికంగా ఎదగడం చదువు వలెనే సమకూరుతుందన్నారు. సంపన్నులకే పరిమితమైన డిజిటల్ విద్యను పేద విద్యా ర్థులకు అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యా ర్థులకు ట్యాబ్ లు ఇస్తున్నామన్నారు. దీనిలో విద్యార్థులకు ఉపయోగపడే బైజూస్ సంస్థ రూపొందించిన విద్యార్థులకు ఉపయోగపడే పాఠాలు మాత్రమే ఉంటా యన్నారు. పచ్చ పత్రికలు గోల చేస్తున్నట్టు ఇతర సమాచారం ఈ ట్యాబ్ లలో ఉండవని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ఒక ట్యాబుకు ప్రభుత్వం 33 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నందున ప్రతి విద్యార్థి దీనిని సద్వినియోపరుచుకొని కార్పొరేట్ స్థాయి పాఠశాల విద్యార్థులతో పోటీపడాలని ఆకాంక్షించారు ఎంఈఓ బ్రహ్మాజీ మాట్లాడుతూ రావికమతం మండలానికి 600 ట్యాబులు అవసరం కాగా. మొదట విడుదల 3 మాత్రమే వచ్చాయని వీటిని ఐదు హైస్కూల్ లకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు ఇంకను రావికమతం గర్ల్స్ హై స్కూల్, మరుపాక మోడల్ స్కూల్, మేడివాడ హై స్కూల్ జెడ్ కొత్తపట్నం హై స్కూల్ కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఇంకను ట్యాబులు రావాల్సి ఉందని తెలిపారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మహాలక్ష్మి నాయుడు కంచిపాటి జగన్నాధ రావు, రావికమతం జిల్లా పరిష త్ హై స్కూల్ చైర్మన్ కొసిరెడ్డి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి ఆసరి వాసు గోవిందరావు తదితరులు

## మూడవసారి 'ఉరిటిని' వరించిన కన్వీనర్ పదవి

**- కన్వీనర్‌తో పాటు మండల కమిటీ నియమించిన అధిష్టానం**
**- పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి**

**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** సుదీర్ఘ రాజకీయ అనుభవంగల ఉరిటి రామా రావు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముచ్చటగా మూడవసారి మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పదవిని కట్టబెట్టింది.అదేవిధం గా మండల కమిటీని నియ మిస్తూ పార్టీఅధిష్టానం ఉత్త ర్యులువిడుదలచేసింది. ప్రస్తు తం రామారావు మండల పరిషత్ అధ్యక్షులుగా కొనసా గుతున్నారు. ఇప్పటికే ఎంపీపీ గా ఉన్నరామారావుకు ఉత్తమ ఎంపీపీ అవార్డు వరించింది. గడిచినరెండు దఫాలుగా మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా రామారావు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తిం చిన అధిష్టానం మూడవసారి మండల కన్వీనర్ పదవిని కట్టబెట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షులుగా జాగాన తిరుపతి రావు,గులిపల్లి శ్రీనివాసరావు, లను నియమించారు.ప్రధాన కార్యదర్శులుగా రౌతు రామినా యుడు,పట్టా లక్ష్మణరావు, బోను చంద్రశేఖరరావు లను నియమించారు. ట్రెజరర్ గా తెర్లి ఎల్లమునాయుడును, కార్యదర్శులుగా బాణాల సురేష్, నల్ల శ్రీరాములునా యుడు,గొట్టాపు త్రినాధ, దేవాతి జోజీ, పుప్పాల సత్య ములను నియమించడం జరిగిందని రామారావు తెలి పారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గుంట్రేడ్డి శంకర్రా వు,శెట్టి గౌరునాయుడు, మూడ డ్ల అప్పారావు, బోండపల్లి ప్రసాద్,ఎం ఆనందరావు, జాగాన మురళి,బేత వెంకటనాయుడు, చుక్కల రామి నాయుడు,పల్ల హేమసుందర రావు,అక్కేన వెంక టనాయుడు, అక్కేన రామకృష్ణలను నియమించారు. ఇదిలా ఉండగా ఉరిటి రామారావు ఎంపీ టీసీ వ్యవస్థను ప్రభుత్వం ప్రారం భించినదగ్గర నుంచి గొట్టివలస ఎంపీటీసీ సభ్యులు గా ఇంతవరకు ఓటమి ఎరుగ కుండానేటివరకు ఎన్నికైవస్తు న్నారు. గతంలో రెండున్నర సంవత్సరాలు మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసి న రామారావుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండడంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలుతెలియ జేసి న సమస్యలనుఇట్టే పరిష్క రిస్తూ ప్రజల మన్ననలను పొం దుతున్నారు. ఈ నేప థ్యంలోనే రామారావుకు మూ డవసారి మండ ల కన్వీనర్ పదమని అధిష్టానం కట్టబెట్టింది.ఈ సందర్భంగా రామారావు మాట్లా డుతూ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టా నం తనపై నమ్మకం ఉంచి మూడవసారి కన్వీనర్ పదవిని కట్టబెట్టడం పట్ల పార్టీ అధిష్టానంకు కృత జ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుశర్ల పరీక్షిత్ రాజు,మాజీ ఉపముఖ్య మంత్రి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణికి ధన్యవాదాలు తెలియజేశారు.



## నిరుద్యోగుల డిమాండ్ పక్కదారి




**అరకులోయ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత కొంతకాలం నుంచి ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీల పోస్టులను అర్హులతో భర్తీ చేయాలనే నిరుద్యోగుల డిమాండ్ ను జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ విమర్శించారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 40 వేల ఉద్యోగ, యువతీ, యువకుల ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాల ఆలోచనల నుంచి పక్కదారి పట్టించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడోత్సవాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం క్రీడా స్ఫూర్తితో ఆటల పోటీలు నిర్వహిస్తుందని నమ్ముతున్న యువత ఆ భ్రమలో నుండి బయట పడాలని ఆయన కోరారు.ఆలో చనలో ఉన్న ప్రభుత్వం ఆ దిశగా క్రీడోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. ఇప్పటికైనను జగన్ ప్రభుత్వం మేల్కొని నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో భాగంగా జనవ రి క్యాలెండర్ ను తక్షణమే ప్రకటించి ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హులను నియమించి నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలని పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల శాఖ నాయకులు జి.బుజ్జి బాబు, సిహెచ్. బలరాం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం చేరిన అయోధ్య రాముని అక్షింతలు

**- శ్రీ సీతారామభజన మండలి ఆధ్వర్యంలో అక్షింతలు పంపిణీ**
**- భజన మండలి సభ్యులు బడే త్రినాధరావు వెల్లడి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** అయోధ్య నుంచి వచ్చిన రామస్పర్శిత అక్షింతలు మండల పరిధిలోని సీతా రాంపురం గ్రామంలోని రామాల యంకు ఆదివారం చేరు కోవడం జరిగింది. ఈ మేరకు శ్రీసీతా రామ భజనమండలి సభ్యులు గులిపల్లి చిన తిరుపతిరావు ఆధ్వర్యం లో భజన చేసు కుంటూ అయోధ్య నుంచి వచ్చిన రామస్పర్శిత అక్షింత లను రామమందిరంలో భద్రపరిచారు.అదే విధముగా జైశ్రీరామ్,జైశ్రీరామ్,జైజై శ్రీరామ్ అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ ఈఅక్షింతలను పంపిణీ చేయను న్నారు. ఈ సందర్భంగా శ్రీసీతారామ భజన మండలి సభ్యులు బడే త్రినాధ రావు, బడే సుధారాణిలు మాట్లాడు తూ అయోధ్య నుంచి వచ్చిన రామస్పర్శిత అక్షింతలను సీతారాంపురం గ్రామంతో పాటు అడ్డాపుశీల, కొంకడి వరం, దళాయివలస, శివరాం పురం,పి ఆర్ ఎన్ వలస, బంటువానివలస, తదితర గ్రామాలకు పంపిణీ చేయ నున్నామని పేర్కొన్నారు. అదే విధంగా శ్రీసీతారామభజన మండలి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## వివక్షతలేని స్వేచ్ఛ సమాజం నిర్మిద్దాం

**- బిడి.బి.యస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు**




**విజయనగరం టౌన్, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా కార్యాలయం, విజయనగరం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సభను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు మాట్లాడుతూ వివక్షత లేని స్వేచ్ఛ సమాజం కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ,సమానత్వము, సౌభ్రాతృతము, న్యాయము అనే అంశాల పైన రూపొంది%శీ%చినా, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లుకావస్తున్నా నేటికీ సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయి. అంటరాని తనం, అత్యాచారాలు రోజురోజుకీ పెరుగుతున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికలు తెలియజేస్తున్నాయి. ఈ నివేదికను గమనిస్తే దేశ పౌరులకు ఆందోళన కలగక మానదు. కాబట్టి 67వ జయంతి సందర్భంగా వివక్షత లేని సమాజాన్ని సాధించేందుకు నడుం బిగించాలని, ఆదిశగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రాయి ఈశ్వర రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం అంటే స్వేచ్ఛ సమానత్వాన్ని కాపాడుకోవడమేనని తెలిపారు ఈ కార్యక్రమంలో డొమెస్టిక్ వర్కర్స్ కన్వీనర్ కోరుకొండ మహిళా మహిళా సమానత్వం నేటికీ సాధించబడలేదు మహిళలపై అగత్యాలు నిరంతరం పెరుగుతూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు వరలక్ష్మి న్యాయవాది బొబ్బాది పార్థసారథి, ఎమ్ సీత, ఎస్ సౌజన్య పాల్గొన్నారు.

## వికసిత్ భారత కార్యక్రమంపై అధికారుల నిర్లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**



**రావికమతం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ కార్యక్రమానికి డుమ్మా కొట్టిన అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గల రాజేశ్వరరావు తెలిపారు. మండలంలో గుమ్మాలపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమానికి పలు ప్రభుత్వ శాఖల అధికారులు డుమ్మాకొట్టారు. వీఆర్వో మురళీకృష్ణ పంచాయతీ కార్యదర్శి దాలి నాయుడు పిహెచ్సి వైద్యాధికారి దుర్గాప్రసాద్ లు మాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉజ్వల 2 గరీబ్ కళ్యాణ్ రోజున పీఎం కిసాన్ యోజన తదితర పథకాలు పై బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గల్లా రాజేశ్వరరావు గ్రామస్థు లకు వివరిస్తు న్నారు. ఈ పథకాలపై తమకు అవగాహన లేదని పూర్తి సమాచారం ఇవ్వాలని పలువురు గ్రామస్తులు కోరారు దీనికి సంబంధించిన ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశానికి రాకపోవడంతో తన వద్ద సమాచారం లేదని రాజేశ్వరరావు బదులిచ్చారు కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై పూర్తి సమాచారం తెలిపినప్పుడే సమావేశం నిర్వహించాలని గ్రామస్తులు ప్రసంగాన్ని అడ్డుకున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని రాజేశ్వరరావు తెలియజేసి సమావేశం ముగించారు.

# తూకంలో మోసాలకు పాల్పడుతున్న షాపులపై దాడులు...

విశాఖపట్నం,డిసెంబర్ 31 మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జరుగుతున్న కేకులు, స్వీట్ల విక్రయాల దారులపై లీగల్ మెట్రాలజీ శాఖ ఉప నియంత్రకులు, కే.టీ రవికుమార్ ఆదేశాల మేరకు విశాఖ సిటీ, గాజువాక పరిధిలో శనివారం, ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కేకుల కొనుగోళ్లలో తక్కువ తూకం పై 10 కేసులు, మరియు ప్యాకేజీ నిబంధనల ఉల్లంఘన పై 21 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా





ఉప నియంత్రకులు కే.టి రవికుమార్ మాట్లాడుతూ తూకాలలో ఎటువంటి మోసాలు జరిగిన ఊరుకునేది లేదని, వెంటనే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీలలో సహాయ నియంత్రకులు పి.డి.వి అప్పలరాజు, ఎన్.వి రమణమూర్తి, ఎం రాధాకృష్ణ, సిటీ పరిశీలకులు వి. రామారావు, గాజువాక పరిశీలకులు ఎస్.ఉమాసుందరి పాల్గొన్నారు.



## విశాఖ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

-నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,
-జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం డిసెంబర్ 31:- విశాఖ నగర ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలను మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. నూతన సంవత్సరంలో నగర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని అలాగే విశాఖనగరం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు.

## సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం రద్దు.



విశాఖపట్నం,డిసెంబర్ 31 మేజర్ న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో 2024వ జనవరి 1 వ తేదీన (సోమవారం) నిర్వహించవలసిన "జగనన్నకు చెబుదాం" (స్పందన) వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 1 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఐచ్ఛిక సెలవును విడుదల చేసిన సందర్భంగా.., అధికారులు, ఉద్యోగులు అందుబాటులో ఉండనందున సోమవారం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని రద్దు చేయడమైనది కమిషనర్ తెలిపారు.

# సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం

**: సౌత్ ఏసీపీ త్రినాథరావు- ఎస్సిఆర్డబ్ల్యూఏ గాజువాక యూనిట్**
**జర్నలిస్టులకు డైరీ,స్వీట్స్ పంపిణీ**

గాజువాక ,మేజర్ న్యూస్సామాజిక శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని సౌత్ డివిజన్ ఏసిపి త్రినాథరావు అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ ఆధ్వర్యంలో అసోసియేషన్ 2024 నూతన డైరీని ఆదివారం ఎస్.బి.టీ హెూటల్ లో ఆవిష్కరించారు. ఈ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయ ధ్యేయంగా జర్నలిస్టులు అందిస్తున్న సేవలను కొనియాడారు. అసోసియేషన్ తరపున చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో తనను కూడా భాగస్వామ్యం చేయడం సంతోషం అన్నారు. గాజువాక సీఐ భాస్కరరావు మాట్లాడుతూ సమాజంలో చెడును నివారించి మంచిని ప్రోత్సహించే విధంగా పోలీసులు కృషి చేస్తున్నారని ఈ ప్రయత్నంలో జర్నలిస్టుల సహకారం మరువలేనిదని అన్నారు. జర్నలిస్టులకు సంక్షేమమం అందిస్తున్న ఎస్సీఆర్డబ్ల్యూఏ సేవలు అభినందనీయం అన్నారు..అసోసియేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు బంగారు అశోక్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి సుమారు 8 ఏళ్ళు అవుతొందన్నారు. ఈ ఎనిమిదిళ్లలో అసోసియేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.రాబోయే రోజుల్లో



మంచి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు . సభ్యుల సహాయ సహకారాలతో అసోసియేషన్ ను మరింత బలోపేతం చేయడానికి అలాగే అసోసియేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జర్నలిస్ట్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం సౌత్ జోన్ ఏసీపీ త్రినాథరావు,గాజువాక సిఐ భాస్కరరావు,ఎస్.బి.టి హెూటల్ యజమాని రఫీ చేతుల మీదుగా సభ్యులకు డైరీ , స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గరికిన ఎల్లాజిరావు,కార్యవర్గ సభ్యులు అనేష్ కుమార్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 7 న బీజేపీ ల బీసీ సామాజిక చైతన్య సభ

**జీరో బీసీ బడ్జెట్ తో పాలించిన వైసీపీ**



విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : జనవరి 7 న బీసీ సామాజిక చైతన్య సభ నిర్వహించనున్నట్టు నగర బీజేపీ ముఖ్య నేతలు ప్రకటించారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో బీసీ సామాజిక చైతన్య సభ ప్రకటన చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు పివీఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి విశ్వనాథ్ రాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కంటుబుక్త శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వల్లిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ మురళి తదితరులు మాటాడారు. రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను నిలదీస్తూ భారతీయ జనతా పార్టీ బీసీ సామాజిక చైతన్య సభను నిర్వహిస్తుందన్నారు. జనవరి 7న ఏఎస్ రాజా కళాశాల గ్రౌండ్లో నిర్వహించే ఈ సభ ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. వైసిపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సమాజం వంచనకు మోసానికి గురైందని మేనిఫెస్టిలో ఎన్నికల ముందు పాదయాత్రలో బీసీల కోసం ఎన్నో హామీలు ఇచ్చి ఆ హామీలు తుంగలో తొక్కిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. జీరో బిసి బడ్జెట్ తో పాలన చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమేనని, 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక్క కార్పొరేషన్ కి కూడా నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు మెంబర్లకు విధులు కల్పించకుండా బీసీ సమాజాన్ని అవమానించారని ఆరోపించారు. బీసీ సబ్సిడీ రుణాలు సైతం నిలిపివేశారని, బీసీ పారిశ్రామిక వ్యాప్తులకు మూలధన రుణాలు సబ్సిడీ వడ్డీ రుణాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. బీసీ విద్యార్థులకు విదేశీ విద్య రుణాలు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఈ రోజున బీసీ సంక్షేమానికి బీసీల అభివృద్ధికి పనిచేయవలసినటువంటి బీసీ కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారని తెలిపారు. అలాగే బీసీ విద్యార్థులకి తీరని ద్రోహం చేస్తూ శిక్షణ నైపుణ్య తరగతులు గాని అలాగే బీసీ స్టడీ సెంటర్లను మూసేసి ఉంచారని చెప్పారు. సంక్షేమ హాస్టల్స్ లో సరైన సదుపాయాలు లేవని, ఏ రోజున బీసీల కోసం బీసీల పిల్లల భవిష్యత్తు కోసం ఒక్క కార్యాచరణ కూడా చేయకుండా బీసీలను ఉద్ధరించామని జగన్మోహన్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అలాగే బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు కానీ ఆ బీసీ కమిషన్ కి చట్టబద్ధత చేయకుండా బీసీలను వంచన చేసిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని వెల్లడించారు. ఏ విధంగా బిసి ల కోసం చట్టబద్ధత లేనటువంటి బీసీ కమిషన్ పనిచేస్తుందో జగన్ చెప్పాలి అన్నారు. బీసీల భూములకు రక్షణ లేదని, బీసీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. నిరోధించేటువంటి చట్టాలు లేవు ప్రశ్నించేటువంటి వ్యవస్థ లేదు. బీసీలకు అండగా నిలుస్తుంది అనుకొన్న బీసీ కమిషన్ కోరలు లేని కమిషన్ గా మిగిలిందన్నారు. బీసీ కులాలని ఉప కులాలని వర్గాలుగా విభజించి వాళ్ళ మధ్య గోడలు కట్టి పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి నైజాన్ని ప్రజల ముందు చూపిస్తూ బీసీ సమాజాన్ని ఏకం చేసి ఈ రాష్ట్రంలో బీసీ నాయకుల్ని ఏకం చేసి బీసీ సమాజం అభ్యున్నతి కోసం పనిచేస్తున్నటువంటి వ్యక్తుల్ని బిసి విద్యార్థుల్ని యువతని అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున బీసీ సామాజిక చైతన్య సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేవలం ఈ రాష్ట్రంలో బీసీలకు ఏకైక రాజకీయ వేదిక భారతీయ జనతా పార్టీ కాబట్టి ఆంధ్రప్రదేశ్లో ఉన్న బీసి సమాజం బీసీ సామాజిక చైతన్య సభని విజయవంతం చేయడం ద్వారా మోడీ కి అండగా నిలిచి భాజపా తో కలసి రావాలని పిలుపునిచ్చారు.

## కనకమహాలక్ష్మి కృపతోనే విశాఖ పురోగతి

**అమ్మవారికి శారదా పీఠం తరపున పట్టు వస్త్రాలు**
**- స్వరూపానందేంద్ర స్వామి**



విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్న్యూస్ :విశాఖపట్నానికి ఉనికి లేని సమయంలోనే కనకమహాలక్ష్మి అమ్మవారు స్థానికంగా వెలిసిందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి పేర్కొన్నారు. విశాఖ నగరం పురోగతి సాధించిందంటే అమ్మవారి కృపతోనే సాధ్యమైందని తెలిపారు. ఆదివారం రాత్రి స్వరూపానందేంద్ర స్వామి కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. మార్గశిర మాసోత్సవాలలో పాల్గొని పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. విశాఖ శారదాపీఠం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం చేపట్టిన వేదసభలో మాట్లాడారు. అమ్మవారికి ఆగమాలతో కూడిన ఆరాధన జరుగుతున్నా, సుస్వరాలతో కూడిన వేద పారాయణ మధ్య భక్తులను అనుగ్రహిస్తున్న ఏకైక క్షేత్రం కనకమహాలక్ష్మి ఆలయమేనని చెప్పారు. మార్గశిర మాసంలో లక్షల్లో తరలివచ్చే భక్తులకు సౌకర్యాల కల్పనలో అధికారులు సఫలమయ్యారని అభినందించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



గాజువాక ,మేజర్ న్యూస్గాజువాక జీవీఎంసీ 65 వార్డులో కొలువై ఉన్న సత్తమ్మ తల్లి అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా నూతన సంవత్సరం సందర్భంగా సతం తల్లి అమ్మవారి క్యాలెండర్ ని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులు 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ 76వ వార్డు వైసిపి ఇంచార్జ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ దొడ్డి రమణ పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సత్తమ్మ తల్లి అమ్మవారి క్యాలెండర్ ని ఆనందదాయకంగా ఉందని ఆ అమ్మవారి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని అంతేకాకుండా గాజువాక నియోజకవర్గం లో ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు కార్యక్రమంలో మార్కెట్ ఉపాధ్యక్షులు వెల్లూరి శ్రీనివాసరావు ఉత్సవ కమిటీ చైర్మన్ సూరిశెట్టి శివ, బీసెట్టి సింహాచలం నాయుడు, శరగడం కోటి శరగడం సత్యనారాయణ, మల్ల సత్తిబాబు, పెదకం శెట్టి జోగ్ అప్పారావు, మద్దాల అప్పారావు , దొడ్ల జగదీష్ ,డిల్లు, గోమాడ వాసు, ఆడారి గణేష్, కోయిలాడ అప్పారావు, కాండ్రేకుల శివ, వెలగ శ్రీను, అల్లా సురేష్, దాడి శేఖరు, మద్దాల శివ ప్రకాష్, కోయిలాడి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్డి సంక్షేమ సంఘం వన భోజన మహెూత్సవం

**భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి**
**-ప్రభుత్వాన్ని కోరిన రెడ్డి సంక్షేమ సంఘం**

ఆరిలోవ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 13వ వార్డు పరిధి, ముడసర్లోవ రోజ్ గార్డెన్లో శ్రీ వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన భోజన మహెూత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నీలాపు వివేకానంద రెడ్డి సభా ధ్యక్షతన జరిగిన రెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ప్రసంగిస్తూ రెడ్డి సామాజికవర్గ సేవలను విస్తృతపరిచేందుకు వీలుగా ఓ భవనాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకట రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గ భవన నిర్మాణానికి వీలుగా స్థల కేటాయింపునకు తన వంతు కృషి చేస్తానన్నారు. వీడీసీఏ కార్యదర్శి ఎస్. ఆర్. గోపీనాథ్ రెడ్డి, శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, ఏయూ మాజీ వీసీ పివిజిడి ప్రసాదరెడ్డి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వేమన సంక్షేమ సంఘం సలహా కమిటీ చైర్మన్ డి.



నారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సత్తి నాగేశ్వరరెడ్డి, అధ్యక్షులు నీలాపు వివేకానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి రామకృష్ణా రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండ్రోజుల వ్యవధిలోనే రోగికి స్వాంతన 'నారాయణ' ఆస్పత్రి వైద్యుల చొరవ



విశాఖపట్నం, న్యూస్లీడర్, డిసెంబర్ 30: రెండ్రోజుల వ్యవధిలోనే ఓ రోగికి వెంటిలేటర్ వైద్యం నుంచి ఉపశమనం కల్పించి, ప్రాణాలు పోసి నారాయణ మెడ్సిటీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి స్వాంతన చేకూర్చింది. జి.కమలాకర్ (40) అనే వ్యక్తి మూత్రపిండాలు, గుండె, ప్యాంక్రియాటిక్ ఇన్ఫెక్షన్తో బాధపడుతున్నారు. వేరే ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నా ఫలితమివ్వలేదు. దీంతో ఆయన ఈ నెల 19న 'నారాయణ'లో చేరారు. విశాఖలో పేరొందిన డాక్టర్ టి.నారాయణరావు గారిని, ఆయన బృంద సభ్యులు డాక్టర్ విజయకుమార్ రావు (అనస్థీషియా, క్రిటికల్ కేర్ విభాగాధిపతి), డాక్టర్ ఆదిత్య, డాక్టర్ గాయత్రి, డాక్టర్ అచ్యుత్ లు రోగి కమలాకర్ పరిస్థితిని గుర్తించారు. అప్పటికే కమలాకర్ బ్లడ్ ప్రెజర్, పల్స్ వాల్యూస్ రికార్డవ్వడం లేదు. ప్యాంక్రియాస్ ఇన్ఫెక్షన్ వల్ల రోగి శరీరంలో కొన్ని అవయవాలు కూడా చెడిపోయాయి. దీంతో నారాయణ వైద్య బృందం ఎంతో శ్రమించి వెంటిలేటర్పై ఉన్న కమలాకర్ను కేవలం రెండ్రోజుల వ్యవధిలోనే సాధారణ స్థితికి తీసుకు రాగలిగారు. నారాయణ మెడ్ సిటీ ఆస్పత్రిలో అధునాతన, అంతర్జాతీయ వైద్య విధానం, వైద్య పరికరాలతో సహా అత్యంత నైపుణ్యమున్న వైద్య బృందం ఉందని నిర్వాహకులు తెలిపారు. అందువల్లే రోగి సరైన సమయానికి కోలుకోగలిగారని, అందుకు వైద్య బృందాన్ని ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ నారాయణరావు అభినందించారు.

## ఏటా అన్ని మతాల వారిని తీర్ధ యాత్రలకు సాయం చేస్తా..!

**కొత్త ఏడాది సందర్భంగా నిర్ణయించుకున్నానన్న నజీర్**



విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్న్యూస్ :తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతీ ఏటా పేద ముస్లింలను మక్కా యాత్ర కు పంపిస్తూ ఆదరిస్తున్న తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ నూతన సంవత్సరం సందర్భంగా పేద క్రిస్టియన్ ను కూడా ఇకపై జెరుసలాం యాత్రకు,పేద హిందువును కాశీ యాత్రకు పంపించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆదివారం మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో నూతన సంవత్సరం సందర్భంగా ఈ ఏడాది నుంచి అన్ని మతాల పేదలను వారివారి పుణ్య తీర్థాలకు పంపించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు ఆరుగురిని మక్కా యాత్రకు పంపించానని,ఈ ఏడాది నుంచి జెరూసెలం యాత్రకు వెళ్లే ఒక పేద క్రిస్టియన్ ను ఏభై వేలరూపాయల సహాయం అందచేస్తానని తెలిపారు.పేద హిందువు కాశీ యాత్రకు వెళ్లేందుకు పూర్తి ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు.అన్నిమతాలు తనకు ఒక్కటేనని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించి, అన్ని మతాలకు సరైన గౌరవం ఇచ్చి,అన్ని రకాల పథకాలతో ఆర్థికంగా, సామాజికంగా ఆదుకున్న ఏకైక నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.తాను జీవించినంత కాలం ప్రతీ ఏటా ఒక పేద ముస్లిం,ఒక పేద క్రిస్టియన్,ఒక పేద హిందువును మక్కా,జెరూసలెం,కాశీ యాత్రకు పంపుతానని నజీర్ ప్రకటనలో హామీ ఇచ్చారు.తమ పార్టీ నేతలు లబ్దిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు.

# దేశ అబివృద్ధికి కలసి పనిచేద్దాం : కేఏన్ఆర్



గాజువాక, మేజర్ న్యూస్గాజువాక 65వ వార్డు ఇండోర్ స్టేడియంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ తెలియజేసి,అందజేసే విధంగా ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పలువురు ఆయుస్మాన్ భారత్ , ముద్ర లోన్ లబ్ధిదారులు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపి కోకన్వీనర్ సోంబాబు మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రోహిణి , వార్డు అధ్యక్షులు రంజిత్ కార్యదర్శి వెంకటనారాయణ , జీవీఎంసి అధికారులు పద్మావతి,వెంకటరత్నం గవర్నమెంటు హాస్పటల్ డాక్టర్ వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గోప్పిలి గ్రామంలో చోరీ



**మెళియాపుట్టి, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** మండలంలో గొప్పిలి గ్రామంలో కోట్నీ సోమేశ్వరరావు ఇం ట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి 8:30 తులాల బంగారం దొం గలించినట్లు బాధితుడు సోమేశ్వరరావు నుంచి ఫిర్యాదు అందినట్లు ఎస్సై టి రాజేష్ తెలిపారు. బాధితుడు తన కుమార్తె హైదరాబాదులో ఉన్న తన కుమార్తె ఇంటికి పది రోజుల క్రితం వెళ్లి తిరిగి ఈ నెల 30న ఇంటికి వచ్చి చూడగా తాళం విరగొట్టి బంగారం దోచుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం




**అనకాపల్లి, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** అనకాపల్లి కొట్నివీధిలో ఆదివారం ప్రదాని శ్రీ నరేంద్ర మోడీ తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమానికి జివిఎంసి జోనల్ కమిషనర్ వెమకటరమణ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్య అతిదిగా హాజరైన బారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులతో కూడా వారు పొందిన సంక్షేమ పథకాల గురించి మాట్లాడించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం క్యాలెండర్ అవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొణతాల అప్పలరాజు ,జిల్లా ఉపాధ్యక్షులు ఉడా రమేష్ ,మండల అధ్యక్షులు వి నర్సింగ్ యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో హద్దులు దాటితే అరెస్టు

**- కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్**

**రావికమతం, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** నూతన సంవత్సర వేడుకలు లో యువకులు హద్దులు దాటిన ఎడల క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కొత్త కోట సిఐ సయ్యద్ మహమ్మద్ తెలిపారు. ఆదివారం కొత్తకోట సర్కిల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూత న సంవత్సరం పురస్కరించుకొని మద్యం సేవించి వాహనాలు నడపరాదని రోడ్లపై కేకులు కటింగ్ చేయడం నిషేధించమని తెలిపారు. మితిమీరిన వేగంతో హారన్ మోగిస్తూ రోడ్లపై తిరగడం నేరమన్నారు రాత్రి పన్నెండు గంటల ముప్పై నిమిషాల వరకు మాత్రమే రోడ్లపై తినడానికి అనుమతి ఉందన్నారు దీనిని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు పాల్గొన్నారు.

## రట్టిని గ్రామంలో 60 లీటర్ల నాటు సారా స్వాధీనం



**మెళియాపుట్టి, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** మండలంలో రట్టిని గ్రామంలో ఆదివారం పాతపట్నం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 60 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకున్నట్లు సిబ్బంది తెలిపారు. ఇందుకు సంబంధించి వ్యక్తులు ఎవరనేది తెలియ రాలేదు.